# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 183 శనివారం 14- 03 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


# మనమే గెలవాలి

**అమరావతి, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇప్పటివరకూ జరిగిన అన్ని ఎన్నికల్లో మనమే గెలిచామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఎన్నిక ఏదైనా మనమే గెలవాలంటూ మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం నాడు రాజధాని అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు సారథ్యంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రులకు ఆయన కీలక సూచనలతోపాటు దిశానిర్దేశం చేశారు.భూగర్భ నీటిమట్టం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. అందుకోసం ఏప్రిల్ 1వ తేదీ నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మే 15 నుంచి కాలువలకు నీరు విడుదల చేయాలని ఆదేశించారు. అందుకు రైతులను ముందస్తుగా సమాయత్తం చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వెలుగొండ ఫేజ్-1 ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేస్తామన్నారు. కృష్ణా నది కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలను పటిష్ట పరచాలని ఆదేశించారు.

మార్చి 16వ తేదీన అన్ని జిల్లాల్లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం కోసం మంత్రి సవిత ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు సాగుతున్న వేళ.. ప్రజలు ఇబ్బంది పడకుండా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ కమిటీలో మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ ఉంటారన్నారు.

గ్యాస్ లేని పక్షంలో ఇండక్షన్ స్టవ్‌లు కొంటున్నారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. వివిధ శాఖల్లో మంత్రులు, ఉన్నతాధికారులపై కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్ ఏప్రిల్ 2వ తేదీన ఇస్తానని సీఎం చెప్పుకొచ్చారు. ఈ నివేదిక ఆధారంగా 2026-2027 ఏడాదిలో పని తీరు మెరుగుపరచుకోవాల్సి ఉంటుందని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నివేదికలో లక్ష్యాలు సాధించడం, ఫైల్స్ క్లియరెన్స్, కేంద్ర నిధులు వినియోగం, పథకాల అమలు వంటి అంశాలు రహస్య నివేదికలో ఉంటాయని ఆయన వివరించారు.పంచాయతీలు మాదిరిగా జలవనరుల శాఖ కూడా నీటి పన్ను వసూలు చేయాలని ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సీఎం సూచించారు. మీరు చేసిన పనిని.. మీడియాకు చెప్పుకోవడంలో ఫెయిల్ అవుతున్నారంటూ మంత్రులకు సీఎం చంద్రబాబు హితబోధ చేశారు. ఇప్పటివరకూ ప్రభుత్వాన్ని స్థిరత్వానికి తీసుకువచ్చామని, ఇక ఇప్పుడు టేక్ ఆఫ్ చేయాలని తెలిపారు. అందరూ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. అప్పుడు మాత్రమే శాఖల్లో లక్ష్యాన్ని చేరుకుంటారని మంత్రులు, ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



## దేశంలోనే అది మట్నదటి ఏఐ క్యాంపస్:

# బిట్స్ బిలానీ ప్రతినిధులు

**అమరావతి, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న బిట్స్ పిలానీ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్‌గా ఉండబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఆ సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతో పాటు వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటి కోర్సులు సైతం ఇక్కడ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి లోకేశ్‌కు వారు వివరించారు. శుక్రవారం ఉండవల్లిలోని మంత్రి లోకేశ్ నివాసంలో ఆయనతో బిట్స్ పిలానీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బిట్స్ చేపట్టిన నిర్మాణ ప్లాన్లను లోకేశ్ పరిశీలించి.. సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత

2 లో




## కాకినాడ జిల్లాలో

# పెద్దపులి కలకలం.

**కాకినాడ, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో మరో సారి పెద్దపులి సంచారం ప్రజల్లో భయాందోళన రేపుతోంది. ముఖ్యంగా గోదావరి జిల్లాల పరిసర ప్రాంతాల్లో పెద్దపులి కదలిక ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కాకినాడ జిల్లా శంఖవరం మండలంలో పెద్దపులి సంచరిస్తున్న విషయం తెలుసుకొని ప్రజలు భయంతో వణికిపోతున్నారు. మండల పరిధిలోని గౌరవంపేట పంచాయతీ, రాజవరం - మాసంపల్లి గ్రామాల మధ్య ఉన్న సరుగుడు తోటల్లో పెద్దపులి కదలికలను గుర్తించడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం ఈ పెద్దపులి మెడలో జీపీఎస్ రెడియో కాలర్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీని సాయంతో పులి కదలికలను అటవీశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తున్నారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్న అధికారులు, పులిని సురక్షితంగా బంధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పెద్దపులి ఎటువైపు వెళ్తోంది? ఎక్కడ ఆగుతోంది? అనే అంశాలను గమనించడానికి డ్రోన్లను, అత్యాధునిక కెమెరా ట్రాప్‌లను రంగంలోకి దించారు. పెద్దపులి సంచరిస్తున్న మార్గాల్లో ఇప్పటికే ఇనుప ట్రాక్ కేజ్‌లను(బోన్లను) అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. పలిని పట్టుకునేందుకు భారీ ఆపరేషన్ నిర్వహించే అవకాం ఉంది. రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. నాగార్జునసార్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ నుంచి నిపుణులైన బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన అవకాశం ఉంది. అవసరమైతే పశు వైద్యుల పర్యవేక్షణలో ట్రాంక్విలైజర్ గన్‌తో మత్తుమందు

2 లో

# తృణమూల్ కాంగ్రెస్ నేతలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను కలుసుకునేందుకు అపాయింట్‌మెంట్ కోరిన తృణమూల్ కాంగ్రెస్ నేతలకు నిరాశ ఎదురైంది. పశ్చిమబెంగాల్‌లో గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించేందుకు 12 మంది సభ్యుల టీఎంసీ ప్రతినిధి బృందం రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరింది. అయితే ఇంతవరకూ తమకు ఎలాంటి సమాధానం రాలేదని టీఎంసీ ఎంపీ సౌగత రాయ్ శుక్రవారంనాడు తెలిపారు. రాష్ట్రపతి అపాయిమెంట్ కోరుతూ టీఎంసీ ఎంపీ డెరిక్ ఒబ్రెయిన్ ఈనెల 9న లేఖ రాశారని, అయితే ఎలాంటి సమాధానం రాలేదని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే సమయాభావం

2 లో

# ఇరాన్ అధ్యక్షుడు మసౌద్‌తో మోదీ

**ఇంటర్నెట్ డెస్క్:** ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ఫోన్ చేశారు. పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ తీవ్రత పెరగడం, యుద్ధంలో సామాన్య ప్రజలు, పౌరుల ఆస్తులు ధ్వంసం కావడంపై మోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ ఉద్రిక్తతల నడుమ ఇరువైపులా ఎవరూ వెనక్కి తగ్గని నేపథ్యంలో పరిస్థితులు విపరీత పరిణామాల వైపు దారితీస్తుండటంపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారాయన. ఇరాన్ ప్రెసిడెంట్ డాక్టర్ మసౌద్ పెజెష్కియాన్‌తో ప్రాంతీయ పరిస్థితులపై చర్చించాను. అక్కడ ఉద్రిక్తతలు పెరగడం, పౌరుల ప్రాణనష్టం అలాగే పౌర మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లడంపై ఆందోళన చెందాను. భారతీయ పౌరుల భద్రత, వస్తువులు, నిరంతర ఇంధన సరఫరా వంటివి భారత్ ప్రాధాన్య అంశాలుగా ఉన్నాయి. అంతేకాకుండా.. శాంతి, స్థిరత్వానికి దేశం నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, సమస్యల పరిష్కారం కోసం చర్చలు, దౌత్యపరమైన జోక్యం అవసరమన్నాను' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.కాగా.. ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం



నేటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితులు యుద్ధానికి దారితీశాయి. ఈ నేపథ్యంలో పది రోజుల వ్యవధిలో మోదీ ఆయా పశ్చిమాసియా దేశాల నేతలతో సంభాషించారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు ప్రారంభమైన వేళ ఇరాన్ ప్రధాని పెజెష్కియాన్‌తో తొలిసారి మాట్లాడారు మోదీ.

# నల్లమల అడవిలో కార్చిచ్చు.. ఎగిసిపడుతున్న మంటలు..

**నంద్యాల, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నంద్యాల జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. మహానంది క్షేత్రం వెనుక ఉన్న అటవీ ప్రాంతంలో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ఈ ఘటన స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఈ మంటల వల్ల అడవిలో

2 లో




# ఖాతాల్లోకి నిధులు విడుదల.. రైతులను ఆదుకుంటాం: సీఎం చంద్రబాబు

**విజయవాడ, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలోని రైతులను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఒక్కో రైతుకు రూ. 6 వేలు ఇస్తున్నామన్నారు. రైతు ఖాతాలో ఏటా రూ.20 వేలు జమ చేస్తున్నామని తెలిపారు. కేంద్రం రూ. 6 వేలు

2 లో



## దేశంలోనే అది మట్నదటి ఏఐ క్యాంపస్: బిట్స్ బిలానీ ప్రతినిధులు

త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వారిని మంత్రి లోకేశ్ కోరారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర కోర్సులు అమరావతి క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా అమరావతి బిట్స్ పిలాని నిర్మాణాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ క్యాంపస్‌పై వచ్చే ఐదేళ్లలో రూ. 1000 కోట్ల పెట్టుబడి పెడతామని వారు ఈ సందర్భంగా వివరించారు. అలాగే సీఎం చంద్రబాబునాయుడు దార్శనికతకు అనుగుణంగా నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో ఈ క్యాంపస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ నిర్మాణంలో గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ వంటి పర్యావరణహిత విధానాలను పాటిస్తున్నామని తెలిపారు. బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్. చెన్నవీర్, బీఎస్ సహాని తదితరులు మంత్రి లోకేశ్‌ను కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణతో బిట్స్ పిలానీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అమరావతి క్యాంపస్‌లో నిర్మించే భవనాల డిజైన్లను మంత్రి నారాయణకు వారు వివరించారు. రెండున్నరేళ్లలో మొదటి దశ అడ్మిషన్లకు సిద్ధం చేస్తామని ఈ సందర్భంగా మంత్రికి బిట్స్ ప్రతినిధులు తెలిపారు. మందడం, వెంకటపాలెం మధ్య సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన 70 ఎకరాల్లో బిట్స్ క్యాంపస్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మూడు దశల్లో౼ూ×ం క్యాంపస్‌గా బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ నిర్మాణం చేపట్టింది.

## కాకినాడ జిల్లాలో పెద్దపులి కలకలం.

ఇచ్చి పులిని అదుపులోకి తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. శంఖవరం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, ముఖ్యంగా తోటల్లో పనులు చేసేవారు, పశువుల కాపరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు, ఒంటరిగా అటవీ ప్రాంతాలకు, తోటల్లోకి వెళ్లవద్దని హెచ్చరించారు.

## తృణమూల్ కాంగ్రెస్ నేతలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి

కారణంగా రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని తెలుస్తోంది. ఇటీవల 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో పాల్గొనేందుకు రాష్ట్రపతి సిలిగుడికి వెళ్లిన సమయంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి. దీనిపై రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి పర్యటన సమయంలో ముఖ్యమంత్రి నుంచి కానీ, మంత్రుల నుంచి కానీ ఆమెకు అధికారిక స్వాగతం లభించలేదు. ఈవెంట్ ఏర్పాటు, వెన్యూ ఎంపిక తదితర అంశాలపై రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేసారు. తాను కూడా బెంగాల్ ఆడపడుచునేనని, బహుశా తనపై సీఎంకు కోపం ఉ ందేమోనని అన్నారు. బీజేపీ సైతం ఈ చర్యను తప్పుపట్టింది. అయితే, రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరగలేదని, ముందస్తు సమాచారం లేదని మమతా బెనర్జీ తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్రపతి పర్యటనపై కూడా ఆమె సందేహాలు వ్యక్తం చేశారు.

## నల్లమల అడవిలో కార్చిచ్చు.. ఎగిసిపడుతున్న మంటలు..

నివసించే వన్యప్రాణుల మనుగడకు ముప్పు ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు.మహానంది వెనుక అటవీ ప్రాంతంలో మంటలు..

నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానంది ఆలయం వెనుక భాగంలో విస్తరించిన నల్లమల అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ఎండాకాలం కావడంతో ఎండిపోయిన చెట్లు, ఆకులు ఎక్కువగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. స్థానికులు ఈ మంటలను గమనించి వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు రంగంలోకి దిగి మంటలను ఆర్పివేశారు.

వన్యప్రాణులకు పెరుగుతున్న ముప్పు.. నల్లమల అడవులు అనేక రకాల వన్యప్రాణులకు ఆశ్రయంగా ఉన్నాయి. పులులు, ఏనుగులు, చిరుతలు, జింకలు, అడవి పందులు, కుందేళ్లు వంటి జంతువులు ఈ ప్రాంతంలో నివసిస్తుంటాయి. ప్రస్తుతం చెలరేగిన కార్చిచ్చు కారణంగా ఈ జంతువుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అటవీ ప్రేమికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎండాకాలంతో పెరుగుతున్న కార్చిచ్చు..

వేసవికాలం కావడంతో అడవుల్లో కార్చిచ్చు ఘటనలు ఎక్కువగా జరుగుతుంటాయని స్థానికులు తెలిపారు. పొడి ఆకులు, గడ్డి, పొదలు ఉ ండటం వల్ల చిన్న మంట కూడా పెద్దగా వ్యాపించే అవకాశం ఉంటుంది. కొన్నిసార్లు మానవ నిర్లక్ష్యం కూడా కార్చిచ్చుకు కారణమవుతుందని అధికారులు చెబుతున్నారు. సిగరెట్ ముక్కలు, అడవిలో వేసిన చెత్త కూడా మంటలకు కారణమయ్యే అవకాశముంది. అందుకే అడవుల్లో జాగ్రత్తగా ఉండాలని అధికారులు తరచూ సూచిస్తున్నారు.

అటవీ శాఖ చర్యలు అవసరం..

మహానంది వెనుక అటవీ ప్రాంతంలో చెలరేగిన ఈ మంటలను వెంటనే అదుపులోకి తీసుకురావాలని స్థానికులు అటవీ శాఖను కోరుతున్నారు. మంటలు మరింత విస్తరించే ముందు చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున అటవీ సంపద నష్టపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అటవీ శాఖ అధికారులు ప్రత్యేక బృందాలను పంపించి మంటలను అదుపు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

పర్యావరణానికి పెద్ద నష్టం..

అడవుల్లో కార్చిచ్చు వల్ల పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుంది. చెట్లు, మొక్కలు, ఔషధ గుణాలు కలిగిన వనసంపదకు ప్రమాదం ఉంటుంది. అలాగే అడవిలో ఉండే జంతువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉ ంది.

## ఖాతాల్లోకి నిధులు విడుదల.. రైతులను ఆదుకుంటాం: సీఎం చంద్రబాబు

ఇస్తే.. మేం రూ.14 వేలు ఇస్తున్నామని చెప్పారు. శుక్రవారం కృష్ణాజిల్లా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని సూరంపల్లిలో అన్నదాత సుఖీభవ, పీఎం సుఖీభవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని.. రైతుల ఖాతాల్లోకి ఈ పథకానికి సంబంధించిన నిధులు విడుదల చేశారు.అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రైతులు సైతం టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నారన్నారు. రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పంటలకు సమయానికి సాగునీరు ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా జలాలతో కలిపామని సీఎం చంద్రబాబు వివరించారు.

ప్రధాని మోదీ అసోంలో ఉండి దేశంలోని రైతులందరి ఖాతాల్లో నగదు వేశారని.. ఇది టెక్నాలజీకి ఉండే మహిమ అని వివరించారు. అదే సమయంలో కేంద్రం ఇవ్వాల్సిన నగదు అక్కడ విడుదల చేస్తే.. మనం ఇక్కడ విడుదల చేశామని సీఎం చెప్పారు. అవన్నీ మీ ఖాతాల్లో ఇప్పుడు పరిశీలించుకునే పరిస్థితికి వచ్చిందంటే.. టెక్నాలజీ ఏ విధంగా పని చేస్తుందో మీరందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ?

ఈ రోజు ఎన్నికల ముందు తాను, పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగి మళ్ళీ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడంతోపాటు రైతుల్ని పూర్తిగా ఆదుకుంటామని మాట ఇచ్చామని చెప్పారు. అందుకే సూపర్ సిక్స్ పథకాలతోపాటు ఇంకొన్ని సంక్షేమ కార్యక్రమాలు హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ఆ తర్వాత బీజేపీ కూడా కలిసి ఎన్డీఏ కూటమిగా ఏర్పాటయ్యామని సీఎం చంద్రబాబు వివరించారు. గడిచిన ప్రభుత్వం ఏ విధంగా దగా చేసిందనే విషయాలు కూడా మనం ఎప్పటికప్పుడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ?ఈ రోజు మూడో విడతలో 46,85000 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 6 వేలు డిపాజిట్ చేస్తున్నామని తెలిపారు.

అటు కేంద్రం కానీ.. ఇటు రాష్ట్రం కానీ కలిపి మొత్తం రూ. 20 వేల అందిస్తున్నామన్నారు. ఈ విషయం రైతులందరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. తాను రైతు బిడ్డనని.. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. రైతు కుటుంబాలు ఇబ్బందుల్లో ఉండ కూడదనే తన ఆలోచన, తపన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టించామని చెప్పారు.

కృష్ణాజిల్లాలో నీళ్లు ఆలస్యంగా రావడం వల్ల తుఫాన్‌తో రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు ఇవ్వడం ద్వారా పంటలను కాపాడామన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల సుడిగుండంలో ఉందన్నారు. ఏపీ ఇమేజ్ దెబ్బ తిందని.. పెట్టుబడులు పెట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా నిలిచిపోయేలా చేశారన్నారు.

ఈ ఇరవై నెలల్లో ఒక్కో సమస్యను పరిష్కారం చేసుకుంటూ వస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇన్ని సమస్యలు ఉన్నా.. మీకు న్యాయం చేసిన ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమని ధైర్యంగా చెబుతున్నానన్నారు. 47లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు వేశామని పేర్కొన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామని.. రూ. 300 కోట్లు నష్ట పరిహారం, రూ.500 కోట్ల ధరల స్థిరీకరణకు కేటాయించామని గణాంకాలతో సహా సీఎం చంద్రబాబు వివరించారు. పక్కనే ఉన్న తమిళనాడు కానీ.. కర్ణాటక కానీ రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. కానీ ఏపీలో రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చిన ఏకైక ప్రభుత్వం.. ఎన్డీఏ ప్రభుత్వమని స్పష్టం చేశారు. పొగాకు, ఉల్లి రైతులను ఆదుకునేలా ఆర్థిక సాయం అందించామని చెప్పారు. టమోటా, కోకో పంటలు దెబ్బ తింటే.. మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నారు. నష్టపోయిన రైతాంగానికి రూ.1,338 కోట్లు అందచేశామని గుర్తు చేశారు. మేము విజన్ 2047 తయారు చేశాం.. ప్రధాని నేతృత్వంలో వికసిత్ భారత్, ఏపీ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కల సాకారం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్లు అవుతుందన్నారు. ఆ సమయానికి మన దేశం, మన రాష్ట్రం అన్ని విధాలా అగ్రస్థానంలో ఉండాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక.



క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట – పల్నాడు జిల్లా పద్మశాలి సంఘం వారు నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కమిటీ నూతన అధ్యక్షులుగా నరసరావుపేట పట్టణానికి చెందిన జొన్నాదుల హనుమత్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని స్థానిక ప్రకాష్ నగర్ లో నరసరావుపేట అధ్యక్షులు జంజనం వెంకటేశ్వర్లు నివాసం వద్ద ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకోటి అంజిబాబు, గుంటూరు జిల్లా అధ్యక్షులు సర్దార్ జంజనం వెంకట సాంబశివరావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 26వ తారీఖున జరుగనున్న పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని పల్నాడు జిల్లా ప్రజలను సంఘం వారు కోరారు.జిల్లాలోని పద్మశాలిలందరు ఈ సభకు హాజరయి సభను జయప్రదం చేస్తారని హనుమత్ ప్రసాద్ తమ ప్రసంగంలో ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు జంజను వెంకటేశ్వర్లు, సెక్రటరీ గుంటి వెంకటేశ్వరావు,కోశాధికారి చిన్నం రామాంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ అవార్ రష్మింత్, జాయింట్ సెక్రటరీ గంజి జోగేశ్వరరావు,చిన్నశీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐ హెచ్ఆర్ఎఫ్ ఉమెన్ సెల్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాగపూరి .అశ్విని



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ముఖ్య హైదరాబాదులోని హోటల్ కినారా గ్రౌండ్ లో మానవ హక్కుల సభ్యుల అవగాహన సదస్సులో ఐ హెచ్ఆర్ఎఫ్ నేషనల్ చైర్మన్ సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారి చేతులమీదుగా అయ్యే ఐ హెచ్ఆర్ఎఫ్. తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాగపురి అశ్విని గారు. మరియు తెలంగాణ రాష్ట్ర రీజనల్ చైర్మన్ గా వేదెల్లి . సురేష్ గౌడ్ గారు పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది

## నూతన వధూవరులకు దీవెనలు అందించిన కొమ్మలపాటి





క్రీమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : శుక్రవారం నరసరావుపేట పట్టణంలో అప్పిశెట్టి వెంకటేశ్వరరావు కుమార్తె వివాహం అనంతరం రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు మన ఆశీర్వాదాలు అందజేశారు పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయన వియ్యంకుడు వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## అమరజీవి కాంస్య విగ్రహ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీకౌంటర్ ప్రతినిధి, అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ప్రారంభోత్సవానికి విచ్చేయవలసినదిగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డికు శుక్రవారం ఆహ్వానం అందజేశారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఆహ్వాన కమిటీ సభ్యుడు తటవర్తి వాసు ఆధ్వర్యంలో ఆయనను వారి నివాసంలో కలిసి ఆహ్వానించారు. అమరావతిలో ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తప్పక విచ్చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,ఆర్యవైశ్య నాయకులు కోట కిషోర్ బాబు, మురారిశెట్టి వెంకటేష్, వేమూరి సుధాకర్, మంచి కంటి మురళి తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# నూకాలమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లపై సమీక్ష

## ప్రజాదర్బార్‌లో ప్రజల సమస్యలు విన్న ఎమ్మెల్యే బండారు







**ఆలమూరు క్రైమ్ కౌంటర్ ప్రతినిది** బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజక వర్గం, ఆలమూరు మండలం చింతలూరు నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు చింతలూరు నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు భారీగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జాతర ఏర్పాట్లపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, త్రాగునీటి సదుపాయాలు, శానిటేషన్, పార్కింగ్ మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్మించిన తూర్పు, పడమర రాజగోపురాలు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లు, జనరేటర్ మరియు మరుగుదొడ్ల వంటి పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలను విని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, డీఎస్పీ సుంకర మురళి మోహన్, ఎంపీడీవో ఎ రాజు, ఎమ్మార్వో ప్రకాశ్ బాబు,ఎస్ ఐ నరేష్ తదితర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# ఏరియా వైద్యశాలను తనిఖీ చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా.





**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** స్థానిక కలెక్టరేట్ వద్దనున్న ఏరియా ఆసుపత్రిని శుక్రవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ బ్లాక్,ఐసీయు,రక్త నిధి కేంద్రం,ఆర్వో ప్లాంట్లను పరిశీలించారు. ఆసుపత్రిలో వ్యాధిగ్రస్తులతో,వారి సహాయకులతో మాట్లాడారు. వ్యాధిగ్రస్తులకు,ఒక సహాయకుడికి భోజనం తప్పనిసరిగా అందించాలని వైద్యశాల సిబ్బందికి సూచించారు.అన్ని బ్లాకులు పరిశీలించి అక్కడ రోగుల కొరకు అన్ని సదుపాయాలు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏరియా ఆసుపత్రి విస్తరణకు సంబంధించిన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణాలు పూర్తయిన అనంతరం ఏరియా ఆసుపత్రిలో 200 పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ ప్రసూన,వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ సిలండర్లు బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కఠిన చర్యలు

## గృహ ఎల్పీజీ సిలండర్లకు ఎటువంటి కొరతా లేదు– పల్నాడు కలెక్టర్ కృతిక శుక్లా



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** జిల్లాలో గృహ వినియోగదారుల అవసరాలకు సరిపడా ఎల్పిజీ సిలిండర్ల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయనీ ఎటువంటి కొరతా లేదని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను ఆసరాగా తీసుకొని ఎల్పీజీ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం,అధిక ధరలకు విక్రయించడం వంటి బ్లాక్ మార్కెటింగ్ చర్యలు ఎవరైనా చేపట్టినట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.గ్యాస్ సరఫరాలో ఎటువంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా అధికారులు కఠినంగా పర్యవేక్షిస్తున్నారని ప్రతి వినియోగదారునికి అవసరమైన గ్యాస్ సిలిండర్ అందేలా జిల్లా యంత్రాంగం మరియు ఆయిల్ కంపెనీలు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నాయన్నారు.జిల్లాలో గృహ ఎల్పిజీ గ్యాస్ సరఫరా ఎటువంటి కొరతా లేకుండా కొనసాగుతోందన్నారు. జిల్లాలో పనిచేస్తున్న ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వినియోగదారులకు నిరంతరంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాయనీ అలాగే డీలర్లు మరియు డెలివరీ వ్యవస్థ ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో ఎల్పిజీ సరఫరా నిలిచిపోయిందని లేదా కొరత ఏర్పడిందని జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. ఇటువంటి వదంతులను నమ్మి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.వదంతుల ప్రభావంతో కొంతమంది వినియోగదారులు ముందుగానే పెద్ద ఎత్తున రీఫిల్ బుకింగ్ లు చేయడం వలన కొన్నిచోట్ల తాత్కాలికంగా బుకింగ్ మరియు సరఫరాలో స్వల్ప ఆటంకములు కలిగే ఆస్కారము ఉందని అయితే ఇది గ్యాస్ కొరత కారణంగా కాకుండా అకస్మాత్తుగా పెరిగిన బుకింగ్ కారణంగా మాత్రమే జరుగుతోందని అన్నారు. జిల్లా అంతటా ఎల్పిజీ గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతున్నందున ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, ప్రజలు అపోహలు, వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కిరణ్ రాయల్ పై మండిపడ్డ వైసీపీ మహిళా నేత

**మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జనసేన నేత కిరణ్ రాయల్ వైసీపీ పార్టీ నాయకులపై చేస్తున్న వ్యాఖ్యలు తగవని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీతా యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి , భూమన కరుణాకర్‌రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి వంటి నాయకులను విమర్శించే స్థాయి కిరణ్ రాయల్‌కు లేదని ఆమె పేర్కొన్నారు. తిరుపతిలో మీడియాతో గీతా యాదవ్ మాట్లాడుతూ, యాదవ కులస్తులను అవమానించేలా కిరణ్ రాయల్ మాట్లాడడం సరికాదన్నారు. యాదవ సమాజాన్ని విమర్శించే హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. తాను యాదవ్ కులానికి చెందిన మహిళనని, తన కుల ధ్రువీకరణ పత్రం చూపించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అదే విధంగా కిరణ్ రాయల్ కూడా తన కుల ధ్రువీకరణ పత్రం చూపించాలని ఆమె సవాల్ విసిరారు.కిరణ్ రాయల్ పలువురు మహిళలను మోసం చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయని గీతా యాదవ్ వ్యాఖ్యానించారు.

# సూచించిన ప్రదేశాలలోనే వాహనాలు నిలపాలి - ట్రాఫిక్ పోలీసులు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న వాహనాలు పోలీస్ స్టేషన్ కు తరలింపు.




**క్రైమ్ కౌంటర్: నరసరావుపేట–** పట్టణంలోని ప్రధాన వీధులన్నీ ఎక్కడ చూసినా వాహనాల రద్దీతో నిండిపోయి ఉంటున్నాయి. వివిధ రకాల పనులపై పరిసర గ్రామాల నుంచి వస్తున్న ప్రజలు అలాగే పట్టణంలోని ప్రజలు తమ తమ వాహనాలను ప్రధాన వీధుల్లోని షాపులు ముందు రోడ్డు మధ్యలో పార్క్ చేస్తూ రాకపోకలకు అంతరాయాలు కలిగిస్తున్నారు.ఈ సందర్భంగా ఇబ్బందులు పడుతున్న షాపుల వారు,రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు పట్టణ ట్రాఫిక్ పోలీస్ వారికి ఫిర్యాదు చేసిన దృశ్య ట్రాఫిక్ సిఐ. సి.హెచ్. లోకనాధం సూచనలతో శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు.పట్టణంలోని స్టేషన్ రోడ్డు,అరండల్ పేట, మోర్ సెంటర్, మల్లమ్మ సెంటర్ లాంటి ప్రధాన వీధులలో ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ నో పార్కింగ్ ప్రదేశాలలో నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాలను టొయింగ్ వాహనం ద్వారా పోలీస్ స్టేషన్ కు తరలించి వాహనదారులకు జరిమానాలు విధించారు.సూచించిన ప్రదేశాలలోనే వాహనాలను పార్కింగ్ చేయాలని లేదంటే వాహనదారులకు తగిన రుసుం విధించబడుతుందని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ.ఎస్.వేణు,ఆర్ ఎస్ఐ.రాజశేఖర్, ఏఎస్ఐ.శ్రీనివాసరావు,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి పది మంది వ్యక్తులు అరెస్టు.

## రూ. 23,300/– నగదు స్వాధీనం.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** పల్నాడు జిల్లా ఎస్పీ. బి. కృష్ణారావు ఆదేశాలతో శుక్రవారం నరసరావుపేట ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాంపురం లోని ఒక ఇంటి పైన పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న ఒకటవ పట్టణ సి ఐ. ఎస్ కె. టి. ఫిరోజ్ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న పది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 23,300/– నగదు స్వాధీనం చేసుకున్నారు.నరసరావుపేట ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ. ఫిరోజ్ హెచ్చరించారు.

# శనగల రైతులకి ప్రభుత్వం న్యాయం చెయ్యాలి



**మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైయస్ఆర్ జిల్లా, ప్రొద్దుటూరులో శనగల కొనుగోలు కేంద్రంలో భారీ అవినీతి జరుగుతోందని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అన్యాయం జరుగుతోందని వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ప్రొద్దుటూరులోని మార్కెట్ యార్డు శనగల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం శనగలకు క్వింటాల్‌కు రూ.5,875 మద్దతు ధర ప్రకటించినప్పటికీ అక్కడ ఎమ్మెల్యే అనుచరులు భారీ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. మార్కెట్ యార్డు కొనుగోలు కేంద్రం ద్వారా సుమారు రూ.10 కోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సుమారు 20 వేల ఎకరాల్లో శనగ పంట సాగు చేశారని తెలిపారు. రైతుల వద్ద నుంచి క్వింటాల్‌కు రూ.200 చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనల ప్రకారం ఒక క్వింటాల్ అంటే 101 కిలోలు 200 గ్రాములు ఉండాలని, అయితే వరదరాజుల రెడ్డి అనుచరులు మాత్రం 106 కిలోలు తీసుకుంటున్నారని ఆరోపించారు.

## 75 తాళ్లూరు హైస్కూల్లో ఘనంగా కవయత్రి మొల్ల జయంతి





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల జయంతిని ఘనంగా జరిపారు. సమాజంలో మహిళలు చదువుకు దూరంగా ఉన్న కాలంలోనే తన అసాధారణ సాహిత్య ప్రతిభతో మొల్ల రామాయణం రచించిన భక్త కవయిత్రి ఆతుకూరి మొల్ల నేటి తరానికి ఆదర్శప్రాయురాలని, భగవంతునిపై ఉన్న భక్తితో సరళమైన తెలుగులో రామాయణాన్ని రచించి తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని,16వ శతాబ్దంలోనే మహిళా సాధికారతకు, సాహిత్య కృషికి మొల్ల గొప్ప స్ఫూర్తిగా నిలిచారని అని పలువురు వక్తలు ఆమె సాహిత్య గొప్పతనాన్ని కొనియాడారు. దీనిలో హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు,పీసి చైర్మన్ జీవి.హనుమంత రావు, విద్యార్థులు పాల్గొన్నారు

## మత సామరాష్యం ప్రతి ఒక్కరూ పాటించాలి -ఎస్సై ఆంజనేయులు,

### మతం కాదు భారతీయత ముఖ్యం,!!







**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల కేంద్రమైన పెద్దవడుగూరు, జామియా మసీదు వద్దపెద్దవడుగూరు, పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాసం ఉంటూ దైవ ప్రార్థనలతో కాలం గడిపే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును అందజేయడం తమకు చాలా సంతోషంగా ఉందని. ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో భారత దేశంలో నివసించే ప్రతి పౌరుడు దేశం వైపు నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జామ్య మసీద్ ముత్తవల్లి ముత్తూజ మరియు దౌలా సాబ్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తమ మసీదులో ఇఫ్తార్ విందు ఇవ్వడం సోదర భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. జామియా మసీద్ అధ్యక్షుడు షేక్షావలి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందజేసినందుకు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గిరిజన తండాల అభివృద్ధికి అటవీశాఖ అనుమతులివ్వండి- కలెక్టర్ కృతిక శుక్లా.

**క్రైమ్ కౌంటర్ :?నరసరావుపేట–** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు చేరాలంటే అటవీశాఖ అనుమతులు వేగంగా అందించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు.?శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అటవీశాఖ అనుమతులు,వివిధ శాఖల అభివృద్ధి పనులపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా పీఎం జన్ మన్ జల జీవన్ మిషన్,పీఎం సూర్యఘర్ వంటి పథకాల అమలులో ఎటువంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అటవీశాఖ పరిధిలో ఉన్న పాత విద్యుత్తు లైన్ల పునరుద్ధరణ, దేవాదాయ శాఖ పరిధిలోని రోడ్ల నిర్మాణం,టూరిజం అభివృద్ధి పనులకు సంబంధించి అటవీ, రెవెన్యూ మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని గిరిజన తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకుప్రాధాన్యత నివ్వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వీటికి జతచేసి నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు వివిధ ప్రాజెక్టులకు అవసరమైన క్లియరెన్స్‌లను ఆయా శాఖల అధికారులు ఒకరినొకరు సంప్రదించుకుంటూ,



సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.?ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహ, పల్నాడు జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణప్రియ,ఆర్.డబ్ల్యూ.ఎస్, పంచాయతీ రాజ్, ఏపీ సీపీడీసీఎల్, ఆర్ అండ్ బి, పీహెచ్ విభాగాల ఎస్.ఈలు, ఈ.ఈలు, రాష్ట్ర దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, జిల్లా టూరిజం ఆఫీసర్, కోటప్పకొండ, ధైదా, కొండవీడు, దేవవరప్పాడు దేవాలయాల కార్యనిర్వహణాధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఇండియా కిక్ బాక్సింగ్ స్టేట్ లెవెల్ పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన డాక్టర్ చల్లా, సలాది.



**క్రైం కౌంటర్ ప్రతినిధి** ఆలమూరు:పంచ్ పడితే పథకం ఖాయం. ఇటీవల జరిగిన అస్మిత కే లో ఇండియా కిక్ బాక్సింగ్ స్టేట్ లెవెల్ పోటీల్లో పథకాలు సాధించిన ఆలమూరు వారియర్ మాంక్స్ కుంగ్ ఫు విద్యార్థులు పలు పథకాలు సాధించినట్లు కోచ్ అండ్ మాస్టర్ లంకే వెంకటరెడ్డి తెలిపారు. ఈనెల 5వ తారీఖు నుంచి ఎనిమిదో తారీకు వరకు కర్ణాటక బెంగళూరులో నింజారా స్టేడియంలో జరిగిన సౌత్ ఇండియా నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో ఆలమూరు వారియర్ మాంక్స్ కుంగ్ ఫు విద్యార్థులు 32కేజీల క్యాటగిరిలో జొన్నాడ శ్రీ సత్యం కాన్వెంటులో ఆరవ తరగతి చదువుతున్న కర్రీ బాల శ్రీ నందిని బ్రాంజ్ మెడల్, 36కేజీల క్యాటగిరిలో రావులపాలెం శ్రీ నక్షత్ర స్కూల్లో చదువుతున్న తలాటం శ్రీమానస్వి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. వీరు ఈనెల26 నుంచి 29 వరకు తమిళనాడు చెన్నైలో జరగబోయే కే లో ఇండియా నేషనల్ పోటీలకు అర్హత సాధించారు. వీరిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు,కొత్తపేటకు చెందిన కాపు ఉద్యమ నాయకుడు సలాది రామకృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా సలాది రామకృష్ణ మాట్లాడుతు పథకాలు సాధించిన విద్యార్థులు రాబోయే కాలంలో జాతీయ స్థాయిలో బాగా రాణించాలని, మన ఆంధ్రప్రదేశ్ కి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అలాగే వారియర్ మాంక్స్ కుంగ్ ఫు ఫౌండర్ లంకే వెంకటరెడ్డి, సీనియర్ మాస్టర్ నార్గని సెంథిల్ కుమార్,అసిస్టెంట్ కోచ్ పి నానిబాబు, చింతా చిరంజీవి,మల్లాడి శ్రీను, కళ్యాణ్, సురేష్ కూడా వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలుగుబంటి సాయిబాబా,ఆంధ్రప్రదేశ్ ఐక్య కాపునాడు ఆలమూరు మండలం ప్రెసిడెంట్ గొర్రిపూడి పెదకాపు,పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బుూరయ్య,ఎరుకొండ గణేష్,శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మెన్ శ్రీపతి వీర్రాజు,ప్రముఖ వ్యాపారవేత్త వెత్సా శ్రీనివాసు,రావూరి శివ,గుబ్బల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ మూడో విడత పంపిణీ పాల్గొన్న జాన్ సైదా





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు జాన్ సైదా అధ్యక్షతన పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట మండల పరిషత్ ఆవరణలో శుక్రవారం జరిగిన అన్నదాత సుఖీభవా – పి యం కిసాన్ 2025 – 2026 మూడవ విడత పంపిణీ . కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున రైతుల హాజరయ్యారు. నియోజకవర్గ స్థాయి సమావేశంలో మరియు కూటమి నాయకులు, రైతులతో కలిసి ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విరిచువల్ గా ప్రదర్శించారు ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జాన్ సైదా మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోందని రైతు కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నేడు ఒక్కో రైతు ఖాతాకు రూ. 6,000 జమ చేస్తున్నారని, ఇప్పటికే గత రెండు విడతల్లో నిధులు విడుదల చేశారని అన్నదాతల ఖాతాల్లో జమ కూడా జరిగిందన్నారు. దీనికి కొనసాగింపుగా మూడవ విడత కింద నేడు రూ. 23 కోట్లు పెదకూరపాడు నియోజకవర్గానికి అందించడం జరిగింది అన్నారు నియోజకవర్గంలోని రైతుల ఖాతాలోనే నేరుగా లబ్ధి చేకూరుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు, నందిగాం ఆశీర్వాదం, ఏటుకూరి బ్రహ్మయ్య, మంచినేని రాజా, మొగల్ జాన్, అక్కల రామిరెడ్డి, వ్యవసాయ అధికారులు రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఇండేన్ గ్యాస్ వినియోగదారులకు గుడ్ న్యూస్.. ఇక వాట్సాప్‌లో ఒక్క మెసేజ్‌తో సిలిండర్ బుకింగ్!

**మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వంటగ్యాస్ వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రక్రియను మరింత సరళతరం చేస్తూ ఇండేన్ గ్యాస్ సరికొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. గతంలో గ్యాస్ బుక్ చేయాలంటే గంటల తరబడి ఏజెన్సీల చుట్టూ తిరగడం లేదా కాల్ సెంటర్లకు ఫోన్ చేసి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు సాంకేతికతను జోడించి, వినియోగదారులు తమ ఇంట్లో కూర్చునే కేవలం కొన్ని సెకన్ల వ్యవధిలోనే సిలిండర్‌ను రీఫిల్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. ఇది ముఖ్యంగా గ్యాస్ కొరత ఉన్న సమయంలో సామాన్యులకు ఎంతో ఊరటనిచ్చే అంశం. ఈ కొత్త సేవను ఉపయోగించుకోవడానికి వినియోగదారులు ముందుగా తమ మొబైల్ ఫోన్‌లో 7588888824 అనే అధికారిక నంబర్‌ను సేవ్ చేసుకోవాలి. ఆ తర్వాత మీ వాట్సాప్ అకౌంట్ నుండి ఈ నంబర్‌కు అని టైప్ చేసి మెసేజ్ పంపితే సరిపోతుంది. మీరు మెసేజ్ పంపిన వెంటనే సిస్టమ్ మీ అభ్యర్థనను స్వీకరించి, ఆటోమేటిక్‌గా మీ కనెక్షన్ వివరాలను ధృవీకరిస్తుంది. ఏజెన్సీకి వెళ్లకుండానే స్మార్ట్‌ఫోన్ ద్వారా పని పూర్తి కావడంతో వినియోగదారులు దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుకింగ్ ప్రక్రియ విజయవంతం కాగానే, మీకు వాట్సాప్ ద్వారానే కన్ఫర్మేషన్ మెసేజ్ కూడా అందుతుంది. ఇందులో మీ బుకింగ్ నంబర్ మరియు ఇతర వివరాలు స్పష్టంగా ఉంటాయి, దీనివల్ల మీ సిలిండర్ ఎప్పుడు డెలివరీ అవుతుందో సులభంగా తెలుసుకోవచ్చు. ఈ డిజిటల్ విధానం వల్ల బుకింగ్ స్టేటస్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయడం కూడా సులభతరమైంది. వినియోగదారులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు కలగకుండా ఈ వ్యవస్థను అత్యంత పారదర్శకంగా రూపొందించారు. అయితే, ఈ సౌకర్యవంతమైన సేవను పొందాలనుకునే వారు ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించాలి. మీరు వాట్సాప్ ద్వారా బుక్ చేస్తున్న మొబైల్ నంబర్ తప్పనిసరిగా మీ గ్యాస్ కనెక్షన్‌తో ముందుగానే రిజిస్టర్ అయి ఉండాలి. ఒకవేళ మీ నంబర్ రిజిస్టర్ కాకపోయినట్లయితే, వెంటనే మీ సమీప గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి కేవైసీ పూర్తి చేసుకోవడం ద్వారా ఈ సేవలను యాక్టివేట్ చేసుకోవచ్చు.

# క్రైం కౌంటర్ ప్రకాశం

శనివారం 14 మార్చి 2026


## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ! ఎమ్మెల్యే ఇంటూరి



క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 58 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు కాగా సంబంధిత చెక్కులను పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావుశుక్రవారం అందజేశారు. కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 31సార్లు చెక్కుల పంపిణీ జరిగిందని... మొత్తం 1214 మంది లబ్ధిదారులకు 9.82 కోట్ల రూపాయలు అందించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. వారందరి తరపున ముఖ్యమంత్రికుప్రత్యేక ధన్యవాదాలనుతెలియజేశారు. గడిచిన ఐదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్న జగన్మోహన్ రెడ్డికి, తమ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. నీటిపారుదల శాఖకు రూ100 లు ఖర్చు పెట్టలేని చేతగాని పరిపాలన చేశారని, రాష్ట్రానికి రాజధాని లేకుండా కుట్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆహ్వానం



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో, రాష్ట్ర రాజధాని అమరావతిలోఆంధ్ర రాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం, అందులో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 16వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ వేడుక జరుగుతుందన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ సూచనతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రారంభోత్సవ ఆహ్వానం అందిందన్నారు. కందుకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ ఆహ్వాన పత్రికను అందించగా కార్యక్రమానికి హాజరవుతానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## గ్రామ అనుబంధం కమిటీలు




క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,వైస్సార్సీపీ కార్యాలయం లో గుడ్లురు మండలం పరకొండపాడు పంచాయతీ కి సంబందించిన ఆయా గ్రామ అనుబంధం కమిటీలను పూర్తిచేసి మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ కు అందజేశారు. చెరుకూరి బ్రహ్మయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధుల విడుదల!

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,వ్యవసాయ రంగానికి జీవం పోయడంలో, రైతులను ఆదుకోవడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుంటున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా మూడో విడత నిధుల విడుదల కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన నియోజకవర్గంలోని 31,853 మందికి సంబంధించి 13.88 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ రైతులకు మెగాచెక్కును అందించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన రెండు మినీ ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేశారు. హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్గానిక్ ఫుడ్ స్టాల్స్ ను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు మండలంలోని 7,745 మంది రైతులకు 4.52 కోట్లు, గుడ్లూరు మండలంలోని 6,632 మంది రైతులకు 3.88 కోట్లు, వలేటివారిపాలెం మండలంలోని 6,365 మందికి 3.68 కోట్లు, లింగసముద్రం మండలంలో 5,764 మందికి 3.28 కోట్లు, ఉలవపాడు మండలంలో 5,347 మంది రైతులకు 2.96 కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 12.74 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 5.58 కోట్లు కేటాయించిందని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏపీలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ20 వేలు ఇస్తామన్న సూపర్ సిక్స్ హామీని సూపర్ హిట్ చేస్తూ ఈ ఏడాది చివరి విడతగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారని చెప్పారు. 2025-26 సంవత్సరానికి రైతులకు మొత్తంగా 8,985.41 కోట్లు ఇస్తుండగా, ఇందులో రాష్ట్ర వాటా 6,560 కోట్లు, కేంద్ర వాటా 2,425 కోట్లు ఇస్తోందన్నారు. రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు, ఎరువులు అందజేయడంతోపాటు అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు, ప్రకాశం జిల్లాకు నీరు తీసుకురాబోయే వెలుగొండ ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. గతంలో పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టా ప్రాంతానికి నీరు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుదని పేర్కొన్నారు. వృధాగా సముద్రం పాలయ్యే నీటిని, రైతులకు ఉపయోగపడేలా చేయాలన్న ఉద్దేశంతో చంద్రబాబు కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల కోసం ఇంతగా కష్టపడుతున్న ఆయనకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్, ఐఎంసి సభ్యుడు బత్తిన సింహాద్రి, సిటిఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్త అనురాధ, సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్ రావు, వ్యవసాయ శాఖ ఏడి శేషారెడ్డి, హార్టికల్చర్ ఏడిఏ జ్యోతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, మాదాల లక్ష్మీనరసింహం, నియోజవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజవర్గ బిజెపి అధ్యక్షుడు ఘట్టమనేని హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 2 దశల్లో 7 వేలమంది విద్యార్థులకు అవకాశం




మార్చి 13 క్రైమ్ కౌంటర్ న్యూస్): ఏపీ రాజధాని అమరావతిలో మరో ప్రతిష్టాత్మక నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. అమరావతిలో చేపడుతున్న బిట్స్‌పిలానీ ఏఐ ప్లస్ క్యాంపస్ నిర్మాణ ప్రణాళికలను ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం పరిశీలించారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను కలిసిన బిట్స్‌పిలానీ ప్రతినిధులు.. బిట్స్ ఏఐ క్యాంపస్ ప్లాన్‌లను చూపించారు. డిజైన్ల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ వంటి కోర్సులు అమరావతి బిట్స్ పిలానీ క్యాంపస్‌లో ఉంటాయని బిట్స్ పిలానీ సంస్థ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌కు వివరించారు. అమరావతి క్యాంపస్ ద్వారా రెండు దశలలో ఏడువేల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా నిర్మాణాలు చేపడుతున్నట్లు బిట్స్ పిలానీ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. వచ్చే ఐదేళ్లలో అమరావతి బిట్స్‌పిలానీ క్యాంపస్ మీద రూ.1000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు వివరించారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో క్యాంపస్ నిర్మిస్తున్నామని.. ఇప్పటికే పనులు ప్రారంభమైనట్లు నారా లోకేష్‌కు వివరించారు. గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ వంటి పర్యావరణహిత విధానాలను క్యాంపస్ నిర్మాణంలో అనుసరిస్తున్నట్లు తెలిపారు. అమరావతి బిట్స్‌పిలానీ క్యాంపస్ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్‌గా ఉంటుందని వెల్లడించారు. అగ్రికల్చర్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటి కోర్సులు అమరావతి బిట్స్ క్యాంపస్‌లో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి నారా లోకేష్‌కు బిట్స్ పిలానీ ప్రతినిధులు వివరించారు. నిర్మాణ ప్లాన్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేష్.. సాధ్యమైనంత త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభమయ్యేలా చూడాలని కోరారు. మరోవైపు అమరావతిలో అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు.అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లోని నేలపాడులో 50 సెంట్ల స్థలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. దీని నిర్మాణానికి శుక్రవారం రోజు ఉదయం ఫైర్ సర్వీసెస్ డీ.జీ. పీ.వీ.రమణ చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. రూ.1.28 కోట్ల అంచనా వ్యయంతో ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ అమరావతిలో అగ్నిమాపక కేంద్రం నిర్మించనుంది. నేలపాడులో ఏర్పాటు కానున్న ఈ అగ్నిమాపక కేంద్రాన్ని ఈ ఏడాది నవంబర్ నాటికి పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఎట్టకేలకు కోతల్లేకుండా ఫీజుల విడుదల

**బకాయిల చెల్లింపులో 'వడ్డీ' మెలికతో ఆలస్యం**

**ఉన్నత విద్యాశాఖ తీరుతో నెల రోజుల జాప్యం**

**రుణాలు తీసుకొచ్చి బకాయిలు ఇస్తున్నందున**

**7.5శాతం వడ్డీ మినహాయింపునకు ప్రతిపాదన**

**యాజమాన్యాల ఫిర్యాదుతో స్పందించిన సీఎం**



అమరావతి, మార్చి 13 క్రైమ్ కౌంటర్ న్యూస్): ఫీజుల విడుదల ప్రక్రియలో పెట్టిన 'వడ్డీ' మినహాయింపు మెలిక, దాదాపు నెల రోజుల జాప్యంపై వచ్చిన విమర్శలతో ఉన్నత విద్యా శాఖ అధికారులు పొరపాటును సరిదిద్దుకున్నారు. కాలేజీ యాజమాన్యాల ఫిర్యాదులపై సీఎం స్పందనతో ఎట్టకేలకు కోతల్లేకుండా మొత్తం ఫీజుల విడుదల ప్రక్రియ ప్రారంభమైంది. 2024-25కి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు ప్రభుత్వం ఫిబ్రవరి 10న రూ.1,200 కోట్ల విడుదలకు బీఆర్‌వోలు విడుదల చేసింది. దీంతో వెంటనే ఫీజులు తమ ఖాతాల్లో జమవుతాయని కాలేజీ యాజమాన్యాలు ఆశించాయి. కానీ ఉన్నత విద్యాశాఖ అధికారులు ఇక్కడొక మెలిక పెట్టారు. ప్రభుత్వం వద్ద నిధుల్లేకపోయినా రుణాలు తీసుకొచ్చి బకాయిలు ఇస్తున్నందున.. ఆ రుణంపై 7.5 శాతం వడ్డీ కాలేజీలు భరించాలని ప్రతిపాదన పెట్టారు. పైస్థాయి ఆదేశాలతో ఈ ప్రతిపాదన పెట్టారా? లేక అధికారుల నిర్ణయమా? అనేదానిపై తీవ్ర చర్చ జరిగింది. అనంతరం ఈ ప్రతిపాదనపై పలు దఫాలుగా యాజమాన్యాలతో అధికారులు చర్చలు జరిపారు. ఓ దశలో ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకున్నట్లుగా అగ్రిమెంట్ రాయాలని కాలేజీలకు ప్రతిపాదించారు. దీనిని యాజమాన్యాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. మాకు రావాల్సిన బకాయిలను మేం రుణం తీసుకున్నట్లు చూపడం ఏంటని ప్రశ్నించాయి. రుణం తీసుకున్నట్టు చూపించినా, ఆ రుణాన్ని ఏడాదిలో సాంఘిక సంక్షేమ శాఖ తిరిగి చెల్లిస్తుందని, ఆ భారం మీపై పడదని చెప్పినా కాలేజీలు అంగీకరించలేదు. మరోవైపు వడ్డీ కూడా భరించాలనే ప్రతిపాదనను యాజమాన్యాలు తీవ్రస్థాయిలో వ్యతిరేకించాయి. రూ.1,200 కోట్లపై రూ.90 కోట్లు కాలేజీలు కోల్పోవాల్సి వచ్చేది. నెల రోజులు గడిచినా ఈ పంచాయతీ తేలలేదు. కొన్ని కాలేజీల యాజయాన్యాలు సోమవారం ముఖ్యమంత్రికి దాదాపు 250 ఈ-మెయిళ్ల ద్వారా ఫిర్యాదు చేశాయి. తమకు రావాల్సిన బకాయిలను తీసుకోవాలంటే వడ్డీ కట్టాలంటున్నారని, ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశాయి. వెం టనే స్పందించిన సీఎం చంద్రబాబు.. వడ్డీ ప్రతిపాదనపై అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వెంటనే స్పందించిన సాంఘిక సంక్షేమ శాఖ మొదటి దశగా బీసీ-డి కేటగిరీ విద్యార్థులకు సుమారు రూ.300 కోట్ల ఫీజులను మంగళవారం విడుదల చేసింది. ఉగాదిలోగా మిగిలిన రూ.900 కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనిపై కాలేజీ యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ చెక్కును ఆవిష్కరించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి





**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల కేంద్రంలో షాది ఖాన్ లో ఏర్పాటుచేసిన అన్నదాత సుఖీభవ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో రైతులు ప్రత్తి పంట వల్ల ప్రతి ఏడాది తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు ఆలోచించి సేంద్రీయ వ్యవసాయం వంటి నూతన పద్ధతులు అవలంబించి మంచి దిగుబడులు సాధించవచ్చునని ఎందుకు ప్రభుత్వం కూడా ప్రత్యేక అధికారులను నియమించిందని ఆసక్తికర రైతులు అధికారులను సంప్రదించి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రారంభించాలని సూచించారు. నేడు రైతులకు అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఇచ్చే గౌరవం మాత్రమేనని ఇది ప్రభుత్వం అందించే ప్రోత్సాహకంగానే గుర్తించాలన్నారు మండలంలో రైతుల వద్ద జొన్న పంట మద్దతు ధర కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి కేశవరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో రైతులకు నీరు అందిస్తే మరో సహాయం అవసరం లేదు రాయలసీమ వారికి నీరు ముఖ్యమని రైతుల పక్షాన గళం విప్పిన శాసన సభ్యుడు అస్మిత్ రెడ్డి అని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంచాల వ్యవసాయాధికారి వెంకట రాముడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ యోజన కింద 2000 రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కు సంబంధించిన నాలుగు వేల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అవుతాయని ఎందుకోసం రాష్ట్ర ప్రభుత్వం మండలానికి 18. 16 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి రాష్ట్ర ఆరెకటిక కార్పొరేషన్ చైర్మన్ హరికృష్ణ రావు. గంగరాజు. హరినాథరెడ్డి చిన్నవడుగురు దివాకర్ రెడ్డి మాజీ కన్వీనర్లు కేశవరెడ్డి వెంకట్రామిరెడ్డి. పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రకృతి సాగుతో అద్భుతాలు సృష్టిస్తున్నారు.. ఆ రైతుకు సీఎం చంద్రబాబు ప్రశంసలు




**అమరావతి, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రకృతి వ్యవసాయంతో ఆదర్శంగా నిలుస్తున్న గుంటూరు జిల్లా రైతు రోశయ్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. రైతు రోశయ్య చేస్తున్న ప్రకృతి సాగును కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్(ట్విట్టర్) వేదికగా ట్వీట్ పెట్టారు.

75 సెంట్లలో 52 రకాల పంటలు..

గుంటూరు జిల్లా కొల్లిపర మండలం అత్తోట గ్రామానికి చెందిన రైతు రోశయ్య కేవలం 75 సెంట్ల భూమిలోనే 52 రకాల పంటలను సాగు చేస్తున్నారు. ప్రకృతి సేద్య పద్ధతులను అనుసరిస్తూ విభిన్న పంటలను పండించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్న స్థలంలోనే విభిన్న పంటలను సాగు చేసి మంచి ఆదాయం పొందడం ఆయన ప్రత్యేకతగా మారిందని తెలిపారు.

80 ఏళ్ల వయసులో స్ఫూర్తిదాయక ప్రయాణం..

రోశయ్య ప్రస్తుతం 80 ఏళ్ల వయసులో కూడా వ్యవసాయంలో చురుకుగా పనిచేస్తూ ప్రతి నెలా రూ.20 వేలకు పైగా ఆదాయం పొందుతున్నారని చెప్పుకొచ్చారు. చిన్న స్థలాన్ని సమర్థవంతంగా వినియోగించి, ప్రకృతి వ్యవసాయంతో విజయాన్ని సాధించడం యువ రైతులకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.

అద్భుతాలు సృష్టిస్తున్నారు..

భూమిని తల్లిలా భావించి ప్రకృతి సేద్యంతో అద్భుతాలు సృష్టిస్తున్న గుంటూరు జిల్లా అత్తోట గ్రామ రైతు రోశయ్యకి నా ప్రణామాలు. ఎనభై ఏళ్ల వయసులో కేవలం 75 సెంట్ల భూమిలో 52 రకాల పంటలు పండిస్తూ నెలకు రూ.20 వేలకుపైగా ఆర్జిస్తున్న ఆయన విజయగాథ నిజంగా స్ఫూర్తిదాయకం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రేరణ..

2016లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు తీసుకున్న చర్యలతో ప్రేరణ పొందిన రోశయ్య, అప్పటినుంచి ప్రకృతి సాగును ప్రారంభించారని సీఎం తెలిపారు. అప్పటి నుంచి ఆయన సాధిస్తున్న విజయాలు ఇతర రైతులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పుకొచ్చారు.

రైతులకు ఆదర్శం..

రోశయ్య వంటి రైతులు ప్రకృతి వ్యవసాయంతో తక్కువ భూమిలో కూడా ఎక్కువ లాభం పొందవచ్చని నిరూపిస్తున్నారని సీఎం తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయడంతో పాటు మంచి ఆదాయం పొందవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జల జీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్టు పనుల ప్రతిపాదనలను ఆమోదం



**అమరావతి, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జల జీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్టు పనుల వేగవంతం, కడప స్టీల్ ప్లాంట్‌కు భూ కేటాయింపులు, గిరిజన రైతులకు సబ్సిడీలు, మహిళల కోసం హాస్టళ్లు వంటి అనేక ముఖ్యమైన ప్రతిపాదనలను ఆమోదించారు. సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలోని పలు గ్రామాల్లో 424.45 ఎకరాల ప్రభుత్వ భూమిని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ సంస్థకు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.21.30 కోట్ల చెల్లింపుపై ఈ భూమిని ఏపీఐఐసీకి బదలాయించనున్నారు. రెండేళ్లలో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వీటితో పాటు కిమ్స్ ఆసుపత్రికి 2 ఎకరాలు, సంబంధిత ట్రస్టుకు 23 ఎకరాలు, తుళ్లూరు ఎడ్యుకేషన్ సొసైటీకి 3 ఎకరాలు పరిహారంగా కేటాయించారు. బాపట్ల జిల్లాలో లగ్జరీ రిసార్టుల కోసం ఏపీ టూరిజం అథారిటీకి 17 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి 20 ఎకరాలు, నెల్లూరులో ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఎకరం భూమిని కేటాయించారు. ముత్తుకూరులో సింగపూర్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న ఆసుపత్రి కోసం 86 సెంట్ల భూమిని నామమాత్రపు ధరకు ఇచ్చేందుకు నిర్ణయించారు.దాత్రి ఆభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్‌లో భాగంగా 8 గిరిజన జిల్లాల్లోని అటవీ హక్కు పత్రాలు ఉన్న రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌పై 100 శాతం, స్ప్రింక్లర్లపై 90 శాతం సబ్సిడీని శాచురేషన్ పద్ధతిలో అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొండ ప్రాంతాల్లో సాగు చేసే గిరిజనులకు నీటి వనరుల సమస్యను అధిగమించి, అధిక దిగుబడులు సాధించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను 54 శాతానికి పెంచుకోవడం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి వివరించారు.కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'నీటి కాలుష్య నివారణ, నియంత్రణ సవరణ చట్టం-2024'ను రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం, చిన్న చిన్న ఉల్లంఘనలకు విధించే జైలు శిక్షలను తొలగించి, వాటి స్థానంలో జరిమానాలు మాత్రమే విధిస్తారు. ఈ చట్టాన్ని ఆమోదించడం ద్వారా రాష్ట్రంలోని కాలుష్య నగరాలకు 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం' కింద కేంద్రం నుంచి నిధులు పొందేందుకు, పరిశ్రమలపై ఫీజుల భారం తగ్గించుకునేందుకు వీలు కలుగుతుంది.మిషన్ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఉద్యోగాలు చేసే మహిళల కోసం 'సఖీ నివాస్' పేరుతో 30 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. సురక్షితమైన వసతితో పాటు, చిన్న పిల్లలున్న తల్లుల సౌకర్యార్థం ఈ హాస్టళ్లలో క్రెష్ సదుపాయాన్ని కూడా కల్పిస్తారు. ఉద్యోగినులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో హాస్టల్ నిర్వహణకు 8 మంది సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు.జీఎస్టీ సంబంధిత వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు, వ్యాపారులకు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్ని అప్పీళ్లను విజయవాడలోనే విచారిస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీన్ని నివారించేందుకు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడలలో మూడు అప్పిలేట్ ట్రైబ్యునల్ కార్యాలయాలను నోటిఫై చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. దీనివల్ల కేసులు త్వరగా పరిష్కారమై రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం కూడా సకాలంలో అందుతుంది.ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన జల జీవన్ మిషన్ పథకం గడువు ముగిసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కేంద్రం దానిని 2028 వరకు పొడిగించింది. ఈ నేపథ్యంలో, వివిధ పథకాల కింద నిధులు సమకూర్చుకుని రూ.9,355 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు మంత్రివర్గం పరిపాలన ఆమోదం తెలిపింది. అలాగే, తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 3000 నివాస ప్రాంతాలకు రూ.1,814.71 కోట్లతో తాగునీటి పనులు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 76 మండలాల్లోని 65 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ మూడు కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రాఘవాపురంలో 5 ఎకరాలు, ఏలూరు జిల్లా నూజివీడులో 7 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పురుషోత్తపురంలో 5 ఎకరాల చొప్పున భూమిని కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌కు కేటాయించారు. బదిలీలపై వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం దీని ముఖ్య ఉద్దేశం.రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్ట్ గడువు జూన్ 2027 వరకు ఉన్నప్పటికీ, పనులను త్వరగా పూర్తి చేసే లక్ష్యంతో మూడో గ్యాంట్రీ క్రేన్‌ను ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ప్రాజెక్టులో లైనింగ్ పనులతో పాటు, సుదీర్ఘకాలం పనులు నిలిచిపోవడం వల్ల దెబ్బతిన్న రాతి పొరల వద్ద భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఈ అదనపు పనుల కోసం ప్యాకేజీ-63ఏ కు రూ.23.47 కోట్లు, ప్యాకేజీ-64ఏ కు రూ.24.51 కోట్ల అదనపు వ్యయానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వివరించారు.

# విద్యార్థులకు నాణ్యతలేని భోజనం.. మంత్రి లోకేశ్ ఆగ్రహం



**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం మండలం దేవునిచెరువు ప్రభుత్వ పాఠశాలలో గత మూడు నెలలుగా నాణ్యతలేని మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. భోజనం నాణ్యతగా లేదని విద్యార్థులు డస్ట్‌బిన్‌లో పారబోశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీసింది.

ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం

ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత తక్కువగా ఉందనే సమాచారం వచ్చిందని.. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

విచారణకు త్రిసభ్య కమిటీ..

ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకోవడానికి త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ కమిటీ సమగ్రంగా విచారణ జరిపి నివేదిక సమర్పించనుందని వివరించారు. ఆ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

చర్యలు ప్రారంభం..

ఈ ఘటనపై ఇప్పటికే కొన్ని ప్రాథమిక చర్యలు తీసుకున్నామని అన్నారు. భోజనం సరఫరా చేస్తున్న ఏజెన్సీని మార్చడంతో పాటు పాఠశాల హెడ్‌మాస్టర్‌పై కూడా చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# పాత స్థలాలు రిజిస్ట్రేషన్ చేసుకోండి.. బంపర్ ఆఫర్ ఇచ్చిన ఏపీ ప్రభుత్వం..!

**మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మీ పూర్వీకుల నుంచి వచ్చిన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఇకపై సులభతరం కానుంది. ఇప్పటి వరకూ రెవెన్యూ శాఖ నుంచి పొజిషన్ సర్టిఫికెట్ కావాలని రిజిస్ట్రేషన్ చేసే సమయంలో అడిగేవారు. అయితే ఏపీలో కొత్తగా ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చింది. దీని ప్రకారం రిజిస్ట్రేషన్ చేయబోయే వ్యవసాయేతర స్థలాలకు సంబంధించి.. సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుంది. అయితే ఈ స్థలాలపై ఇతరులకు హక్కు లేదని.. నిషేధిత భూముల జాబితాలో లేవని డిక్లరేషన్ లో పేర్కొనాలి. ఒకవేళ తప్పుడు సమాచారంతో రిజిస్ట్రేషన్ చేసుకుంటే మాత్రం.. కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం సూచించింది.



క్రైం కౌంటర్ క్రిష్ణా

# సమానత్వం తో కూడిన ఐక్యతే పవిత్ర రంజాన్ ప్రత్యేకత..

## పేద ముస్లింలకు హజ్రత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానశీ లో 'రంజాన్ తోఫా' పంపిణీ చేసిన కోగంటి సత్యం..







**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,మార్చ్ 13(క్రైం కౌంటర్ డెస్క్):**కొండపల్లి లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానలో రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం సౌజన్యంతో ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. శుక్రవారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం తోఫా పంపిణీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోగంటి సత్యం మాట్లాడుతూ సమానత్వం ఐక్యత రంజాన్ యొక్క ప్రత్యేకత అని అన్నారు. తమకు ఉన్న దాంట్లో సాటివారికి సహాయపడుతూ... వారికి కష్టాలలో అండగా నిలవడం ఎంతో ఆత్మ సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. పేద ముస్లింలకు రంజాన్ సందర్భంగా తోఫా పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతానికి ఎన్నికల్లో పోటీచేసే ఆలోచన లేదన్నారు. సేవ మార్గంలో మాత్రమే ప్రయాణం చేస్తున్నానని చెప్పారు. అల్తాఫ్ బాబా మాట్లాడుతూ నిస్వార్థంతో సేవా కార్యక్రమాలకు చేస్తూ అండగా నిలవటం కోగంటి సత్యం ప్రత్యేకత అన్నారు. ఎలాంటి స్వార్థం, లాభపేక్ష లేకుండా ఎప్పుడు ఆయన సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. ఆ అల్లా ఆయనకు పూర్తి ఆయురారోగ్యాలు యోగక్షేమాలు ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. సత్యం ను ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సన్మానించారు. తోఫా పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు అల్తాఫ్ బాబా భోజనం ఏర్పాటు చెయగా స్వయంగా మహిళలకు వడ్డించారు కోగంటి సత్యం.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందించిన కాసిం, ఈశ్వర్...



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న సుమారు 30 మంది బాలబాలికలకు జనసేన నాయకులు దూదేకుల కాసిం, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపాటి ఈశ్వర్లు పరీక్ష మెటీరియల్ ప్యాడ్ పెన్నులు పెన్సిల్స్ మరియు జామెంట్రీ బాక్స్ లను అందించారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అదేవిధంగా పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులై 570 మార్కులు సాధించిన విద్యార్థులకు లాప్టాప్ ను బహుమతిగా అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో పేద విద్యార్థుల కోసం పదవ తరగతి పరీక్షల దృష్ట్యా అవసరమైన మెటీరియల్ అందించినందుకు ప్రధానోపాధ్యాయులు కాసిం,గ్రామ పెద్ద బత్తుల కాశయ్య మరియు పాఠశాల సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలిపారు.....

# ఏపీ హై కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ లీసా గిల్..

**అమరావతి, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ హై కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ బాధ్యతలు స్వీకరించారు. హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ చేత హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ లీసా గిల్ పంజాబ్, హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ ఏపీ హై కోర్టుకు బదిలీపై వచ్చారు. ఏపీ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రియల్ నెలలో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో అనంతరం ఏపీ హై కోర్టుకు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ వ్యవహరించనున్నారు. జస్టిస్ లీసా గిల్ స్వస్థలం చండిగఢ్ కాగా పంజాబ్ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్బీ, ఎల్ ఎల్ ఎం పూర్తి చేశారు. 1990లో న్యాయవాదిగా పంజాబ్ హర్యానా హై కోర్టు లో ప్రాక్టీస్ ప్రారంభించారు. 2014 మార్చి 31న పంజాబ్ హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు, అడిషినల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడ్వకేట్స్ అసోసియేషన్



వైస్ ప్రసిడెంట్ కేవీ రఘు కుమార్, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకానాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ నారాయణ, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...మార్కాపురం జిల్లా...** గౌరవనీయులైన మార్కాపురం ఎస్పీ ఉత్తర్వులు మేరకు కాకర్ల డామ్ దగ్గరా అడవిలో పేకాట శిబిరంపై , కంభం ఎఱ , సిబ్బంది మరియు నేను రైట్ చేయిగా వారి వద్ద నుంచి 56,000 డబ్బులను మరియు పదిమందిని అరెస్టు చేయటం జరిగింది. తగు చర్య నిమిత్తం వారిని కోర్టు ముందు హాజరు పర్చటం జరుగుతుంది , ంఱ అర్ధవీడు . సిబ్బందితోపాటు వెళ్లారు...

# ఏపీ కేబినెట్ భేటీకి పవన్ కళ్యాణ్ తో సహా ఆరుగురు మంత్రుల గైర్హాజరు



**అమరావతి, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ భేటీకి ఆరుగురు మంత్రులు గైర్హాజరైనట్లు తెలిసింది. వివిధ కారణాలతో మంత్రివర్గ సమావేశానికి ఆరుగురు మంత్రులు దూరంగా ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా ఆరుగురు మంత్రులు కేబినెట్ సమావేశానికి దూరంగా ఉన్నారు. జనసేన ఆవిర్భావ వేడుకల నేపథ్యంలో బిజీగా ఉన్న కారణంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కేబినెట్ భేటీకి రాలేకపోయారు. మరోవైపు అనారోగ్యం కారణంగా మంత్రివర్గ సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, వంగలపూడి అనిత, టీజీ భరత్ సమాచారం అందించారు. భార్య సంవత్సీరకం కారణంగా మంత్రి ఎన్.ఎం.డీ ఫరూక్ హాజరుకాలేకపోయారు. మరోవైపు మార్చి14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ఆ ఏర్పాట్లలో బిజీగా ఉన్నట్లు తెలిసింది. అన్ని జిల్లా కేంద్రాలు, మండలాలు, నగరాలు, పంచాయతీలలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరగనుంది. వాస్తవానికి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పిఠాపురంలో ఘనంగా నిర్వహించాలని తొలుత జనసేన పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అయితే ఎండలు. వేడిగాలుల నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో కాకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని.. జిల్లాలు, మండలాలు, పంచాయతీల వారీగా జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎగరవేయనున్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాన్ని పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించనున్నారు. అలాగే రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు సూచించారు. సభ్యత్వ నమోదు పొడిగింపు మరోవైపు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే సభ్యత్వ నమోదు కార్యక్రమం గడువు మార్చి పదో తేదీతో ముగియగా.. మార్చి 17 వరకూ పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఫిబ్రవరి 26న ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మార్చి 10 వరకు చేపట్టాలని తొలుత నిర్ణయించారు. అయితే సభ్యత్వ నమోదు గడువు పెంచాలని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వినతులు, విజ్ఞప్తులు, పార్టీ ఎమ్మెల్యేల కోరిక మేరకు మార్చి 17 వరకూ పొడిగిస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.


# అమరావతి నిర్మాణంలో ఉన్నా సీడ్ యాక్సెస్ రోడ్డు పనులను పరిశీలించిన నారాయణ

**అమరావతి, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డు పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉండవల్లి వద్ద బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న అత్యాధునిక స్టీల్ బ్రిడ్జ్ పనులను పర్యవేక్షించిన ఆయన, రాజధాని కనెక్టివిటీపై కీలక ప్రకటనలు చేశారు.సీడ్ యాక్సెస్ రోడ్డును మంగళగిరి ప్రధాన రహదారికి అనుసంధానించే క్రమంలో ఇంకా 4.5 ఎకరాల భూమికి సంబంధించిన సమస్య పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఈ భూమిని సేకరించేందుకు ప్రభుత్వానికి చట్టపరంగా అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు మరో నెల రోజుల పాటు వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 9 నాటికి రైతులు స్వచ్ఛందంగా భూసమీకరణకు ముందుకు రాకుంటే, ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధి దృష్ట్యా రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.స్టీల్ బ్రిడ్జి పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయని ఈ నెలాఖరుకల్లా పనులు పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థలు హామీ ఇచ్చాయని మంత్రి తెలిపారు. బకింగ్‌హామ్ కెనాల్ కంటే ముందుగా గుంటూరు ఛానల్, కొండవీటి వాగులపై మరో రెండు స్టీల్ బ్రిడ్జిలు రానున్నాయనిఇవి కూడా పూర్తి అయితే సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం పూర్తయినట్టేనని చెప్పారు.



# ఏపీలో అర్హులందరికి,,,గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇంటి పట్టాలు

**అమరావతి, మార్చి 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలోని పేదలకు వచ్చే రెండేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారికి పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల చొప్పున స్థలం ఇస్తామన్నారు. జిల్లాల్లో ప్రభుత్వ భూములు ఉంటే వాటిలో ఇళ్లు స్థలాలు ఇవ్వాలని.. ఒకవేళ ప్రభుత్వ భూమి లేకపోతే ప్రైవేట్ భూమిని కొనుగోలు చేసి ఇస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని కాలనీలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసిన చంద్రబాబు.. ఆయా కాలనీల్లో ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు కట్టుకున్నవారిని వదిలేసి.. అక్కడ స్థలం వద్దుకునేవారి స్థలాలు రద్దు చేయాలని సూచించారు. అక్కడ కావాలంటే 3 సెంట్లు ఇవ్వాలని.. ఒకవేళ వద్దనే వారికి మరో చోట ఇస్తామన్నారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. 2015 నుంచి 2024 మే వరకు మొత్తం 18 లక్షల ఇళ్లకు 7.27 లక్షల ఇళ్లు పూర్తయ్యాయని హౌసింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3 లక్షల ఇళ్లు పూర్తి చేశారని.. టిడ్కో ఇళ్లు కూడా కలిపి 2.50 లక్షలఇళ్ల గృహప్రవేశాలు చేయబోతున్నామన్నారు. ఇవన్నీ కలిపితే మొత్తం 5.50 లక్షల వరకు ఇళ్లు పూర్తవుతాయన్నారు. మరో 5.27 లక్షల ఇళ్ల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయన్నారు. కేంద్రం హౌసింగ్‌కు సంబంధించిన కార్యక్రమాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ వరకు పొడిగించిందన్నారు. కాబట్టి ఆలోగా ఇళ్లు పూర్తి చేయాలని సూచించారు.. ఒకవేళ పూర్తి చేయలేకపోతే కేంద్రం నుంచి నిధులు



కూడా రావన్నారు. జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తూ ఇళ్లు పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా ఆలోచన చేయాలన్నారు చంద్రబాబు. అధికారులు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రాష్ట్రంలోని బ్లాక్‌స్పాట్‌లను వచ్చే మూడు నెలల్లోగా సరిదిద్దాలని ఎస్పీలు, కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు అవసరమైన నిధులు వెంటనే ఇవ్వాలని ఆర్థిక శాఖాధికారులకు సూచించారు. ప్రమాదాల నియంత్రణ కోసం ప్రతి జిల్లా ఎస్పీకి రూ.కోటి ఇస్తామన్నారు.

# క్రైం కౌంటర్ సినిమా

శనివారం 14 మార్చి 2026




## ఆ రోజు సౌందర్యతో పాటు నేను వెళ్ళాల్సింది..

భారతీయ సినీపరిశ్రమలో ఒకప్పుడు లేడీ సూపర్ స్టార్ గా రాణించింది అందాల తార సౌందర్య. అందం, అభినయంతో ఇండస్ట్రీని శాసించింది ఆమె. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసిన ఆమె... తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషలలోని అందరూ స్టార్ హీరోలతో కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. కేవలం 12 సంవత్సరాల్లో దాదాపు 100కు పైగా సినిమాల్లో నటించింది సౌందర్య. కానీ 31 ఏళ్ల వయసులో కెరీర్ మంచి స్థాయిలో ఉన్నప్పుడే ఎవరు ఊహించని విధంగా విమాన ప్రమాదంలో మరణించింది. తెలుగులో మనవరాలి పెళ్లి సినిమాతో అరంగేట్రం చేసిన సౌందర్య.. తమిళంలో పొన్నుమణి సినిమా తర్వాత చాలా అవకాశాలు వచ్చాయి. 1997లో డైరెక్టర్ సుందరి సి దర్శకత్వం వహించిన అరుణాచలం సినిమాతో సూపర్ స్టార్ రజినీకాంత్ సరసన నటించి అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే హిందీలోనూ బడా హీరోల సినిమాల్లో నటించింది.గ్లామర్ షోకు దూరంగా ఉంటూ సంప్రదాయ పద్ధతిలోనే కనిపిస్తూ.. కేవలం నటనతోనే నంబర్ వన్ హీరోయిన్ గా కొనసాగింది. .స్టార్ హీరోయిన్ గా ఇండస్ట్రీని ఏలుతున్న క్రమంలోనే హెలికాప్టర్ ప్రమాదంలో సౌందర్య కన్నుమూసింది. అయితే సౌందర్య ప్రయాణించిన అదే హెలికాప్టర్ లో తాను కూడా వెళ్ళాల్సింది.. కానీ చివరి నిమిషంలో వెళ్లడం కుదరలేదు అని ఓ హీరోయిన్ తెలిపింది.

ఆమె ఎవరో కాదు సీనియర్ హీరోయిన్ మీనా. గతంలో ఓ ఇంటర్వ్యూలో మీనా మాట్లాడుతూ.. సౌందర్య నా బెస్ట్ ఫ్రెండ్ .. చాలా మంచి వ్యక్తి.. ఆమె మరణవార్త విని నేను తట్టుకోలేకపోయా.. నిజానికి నేను కూడా అదే హెలికాప్టర్ లో ప్రచారానికి వెళ్లాలి.. కానీ నేను షూటింగ్ లో బిజీగా ఉండటంతో నేను వెళ్లలేదు అని తెలిపారు మీనా. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అలాంటి అందాల తార, అంత గొప్ప నటికీ అలాంటి చావు రాకుండా ఉండాల్సింది అని ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. సౌందర్య ఉండిఉంటే ఇంకా ఎన్నో గొప్ప పాత్రలు చేసేవారు అని తెలుగు ప్రేక్షకులు గుర్తు చేసుకుంటున్నారు.





## రోజంతా సూపర్ ఎనర్జిటిక్‌గా ఉండాలంటే ఉదయాన్నే ఇవి తినాల్సిందే!

అల్పాహారం కేవలం ఆకలి తీర్చడం మాత్రమే కాదు, మన జీవక్రియను వేగవంతం చేసి, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. సరైన పోషకాలతో కూడిన బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, మనం ఎంచుకోవాల్సిన ఆహారాల గురించి వివరంగా తెలుసుకుందాం. చాలామంది బరువు తగ్గాలనే ఉద్దేశంతో లేదా ఆఫీసు హడావిడిలో ఉదయం పూట ఏమీ తినకుండానే పనుల్లోకి వెళ్తుంటారు. రాత్రి భోజనానికి, ఉదయం అల్పాహారానికి మధ్య దాదాపు 10 నుండి 12 గంటల సుదీర్ఘ గ్యాప్ ఉంటుంది. ఈ సమయంలో శరీరం పూర్తిగా శక్తిని కోల్పోతుంది. ఆ గ్యాప్‌ను భర్తీ చేస్తూ శరీరాన్ని మళ్ళీ రీఛార్జ్ చేసేదే బ్రేక్‌ఫాస్ట్. దీనిని నిర్లక్ష్యం చేయడం వల్ల దీర్ఘకాలంలో అలసట, ఏకాగ్రత లోపించడం వంటి సమస్యలు తలెత్తుతాయి.బ్రేక్‌ఫాస్ట్‌లో ఉండాల్సిన పోషకాలు

ప్రొటీన్లు- కండరాల పటుత్వానికి, ఆకలిని నియంత్రించడానికి ఇవి అవసరం. గుడ్లు, పప్పు ధాన్యాలు లేదా సోయా వంటివి మీ అల్పాహారంలో ఉండేలా చూసుకోవాలి.

ఫైబర్ (పీచు పదార్థం)- జీర్ణక్రియ సజావుగా సాగడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి ఫైబర్ ఎంతో మేలు చేస్తుంది.

విటమిన్లు ఢ ఖనిజాలు- రోగనిరోధక శక్తిని పెంచడానికి తాజా పండ్లు, కూరగాయల ద్వారా ఇవి మనకు లభిస్తాయి.

బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ ఐడియాస్..నానబెట్టిన డ్రై ఫ్రూట్స్ : నిద్రలేవగానే ఖాళీ కడుపుతో కాఫీ, టీలు తాగడం కంటే.. నానబెట్టిన 5 బాదం పప్పులు, రెండు వాల్ నట్స్ తినడం ఉత్తమం. వీటిలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు చురుకుదనాన్ని పెంచుతాయి. బాదం పొట్టు తీసి తినడం వల్ల అందులోని పోషకాలు శరీరానికి త్వరగా అందుతాయి. ఓట్స్, మొలకెత్తిన గింజలు : ఓట్స్‌లో ఉండే 'బీటా-గ్లూకాన్' అనే ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అలాగే మొలకెత్తిన పెసలు, శనగలు తీసుకోవడం వల్ల సహజసిద్ధమైన ప్రొటీన్లు అందుతాయి. ఇవి తింటే కడుపు నిండుగా ఉండి, జంక్ ఫుడ్ తినాలనే కోరిక కలగదు. తాజా పండ్లు : బ్రేక్‌ఫాస్ట్‌లో ఒక పండు ఉండేలా చూసుకోండి. అరటిపండు తక్షణ శక్తిని ఇస్తే, బొప్పాయి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. యాపిల్, జామ వంటివి యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి.

జాగ్రత్తలు బ్రేక్‌ఫాస్ట్‌లో పంచదార ఎక్కువగా ఉండే సిరియల్స్, మైదాతో చేసిన బ్రెడ్స్ లేదా నూనెలో వేయించిన పదార్థాలను (బజ్జీలు, పూరీ) తగ్గించడం మంచిది. ఇవి తిన్న వెంటనే శక్తిని ఇచ్చినట్లు అనిపించినా, కాసేపటికే మళ్ళీ నీరసం వచ్చేలా చేస్తాయి. ఆరోగ్యకరమైన జీవితానికి పునాది వంటిది అల్పాహారం. రేపటి నుండి మీ బ్రేక్‌ఫాస్ట్ ప్లేట్‌లో ప్రొటీన్లు, ఫైబర్ ఉండేలా చూసుకోండి. ఆరోగ్యంగా ఉండండి, ఉత్సాహంగా పని చేయండి!



## బంగాళదుంపలు ఫ్రిజ్‌లో పెడుతున్నారా?

బంగాళదుంపలు లేని వంటిల్లు ఉండదంటే అతిశయోక్తి కాదు. కూరలు, ఫ్రైస్, చిప్స్ ఇలా రకరకాల వంటకాల్లో మనం దీనిని విరివిగా వాడుతుంటాము. సాధారణంగా ఇతర కూరగాయల కంటే బంగాళదుంపలు ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి కాబట్టి, చాలామంది వీటిని కిలోల కొద్దీ కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటారు. అయితే, ఈ క్రమంలో మనం చేసే అతిపెద్ద పొరపాటు వాటిని ఫ్రిజ్‌లో పెట్టడం. తక్కువ ఉష్ణోగ్రతలో ఆహారం తాజాగా ఉంటుందని మనం అనుకుంటాం కానీ, బంగాళదుంపల విషయంలో ఇది రివర్స్ అవుతుంది.ఫ్రిజ్‌లో పెడితే ఏమవుతుంది? బంగాళదుంపలను తక్కువ ఉష్ణోగ్రత వద్ద ఫ్రిజ్‌లో ఉంచినప్పుడు, వాటిలోని 'స్టార్చ్' (పిండి పదార్థం) చక్కెరగా మారిపోతుంది. దీనివల్ల బంగాళదుంపను వండినప్పుడు అది తియ్యగా అనిపిస్తుంది, ఫలితంగా కూర అసలు రుచి పోతుంది. దీనికంటే ప్రమాదకరమైన విషయం మరొకటి ఉంది. అమెరికాకు చెందిన ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఖీణూూ) ప్రకారం, ఇలా చక్కెర శాతం పెరిగిన బంగాళదుంపలను అధిక ఉష్ణోగ్రత వద్ద వేయించినప్పుడు లేదా వండినప్పుడు 'అక్రిలమైడ్' అనే రసాయన సమ్మేళనం ఉత్పన్నమవుతుంది. ఆహారంలో ఇలాంటి రసాయనాలు ఏర్పడటం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు.

బంగాళదుంపలు ఎక్కువ కాలం తాజాగా ఉండాలంటే ఈ క్రింది చిట్కాలు పాటించండి.చీకటి, చల్లని ప్రదేశం: బంగాళదుంపలను నేరుగా సూర్యకాంతి తగిలే చోట ఉంచకూడదు. వెలుతురు ఎక్కువగా తగిలితే అవి పచ్చగా మారిపోతాయి. కిచెన్‌లోని అలమరలు లేదా చీకటిగా ఉండే మూలలు వీటికి అనువైనవి.

గాలి తగిలేలా చూడాలి: వీటిని ప్లాస్టిక్ కవర్లలో బంధించకూడదు. రంధ్రాలు ఉండే బుట్టలు లేదా జనపనార సంచుల్లో ఉంచడం వల్ల గాలి తగిలి తేమ పేరుకుపోకుండా ఉంటుంది. ఉల్లిపాయలకు దూరంగా: ఇది చాలా ముఖ్యమైన చిట్కా. బంగాళదుంపలను ఎప్పుడూ ఉల్లిపాయల పక్కన ఉంచకూడదు. ఉల్లిపాయల నుండి విడుదలయ్యే వాయువుల వల్ల బంగాళదుంపలు త్వరగా మొలకలు వచ్చి పాడైపోతాయి. బంగాళదుంపలను నిల్వ చేయడానికి పెద్దగా శ్రమించాల్సిన పని లేదు. వంటగదిలో పొడిగా, చల్లగా ఉండే చోట ఉంచితే చాలు, అవి వారాల తరబడి తాజాగా ఉంటాయి. అప్పుడప్పుడు వాటిని గమనిస్తూ మొలకలు వస్తున్న వాటిని వేరు చేస్తే సరిపోతుంది. ఆరోగ్యకరమైన వంట కోసం సరైన నిల్వ పద్ధతులను పాటించండి!

## వరల్డ్ కప్‌తో రూ.1500 కోట్ల రికార్డు

టీ20 వరల్డ్ కప్ 2026లో భారత జట్టు విశ్వవిజేతగా నిలిచి దేశమంతటా పండగ వాతావరణాన్ని నింపింది. వరుసగా రెండోసారి, మొత్తంగా మూడోసారి ప్రపంచ కప్‌ను ముద్దాడి టీమిండియా చరిత్ర సృష్టించింది. అయితే ఈ గెలుపు కేవలం ఆటగాళ్లకు, అభిమానులకే కాదు.. ఐసీసీ తో పాటు ప్రకటనకర్తలకు కూడా భారీ లాభాలను తెచ్చిపెట్టింది. తాజా నివేదికల ప్రకారం..ఈ మెగా టోర్నీ ద్వారా కేవలం అడ్వర్టైజ్‌మెంట్ల రూపంలోనే వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఆదాయం లభించింది. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మ్యాచ్, ఫైనల్ పోరు ఈ కనకవర్షానికి ప్రధాన కారణమయ్యాయి. ఎక్స్ఛేంజ్ ఫర్ మీడియా నివేదిక ప్రకారం.. ఈ వరల్డ్ కప్‌లో కేవలం ప్రకటనల ద్వారానే సుమారు రూ.1500 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. టోర్నీ ప్రారంభంలో అంచనాలు తక్కువగా ఉన్నప్పటికీ, భారత్ వరుస విజయాలతో దూసుకుపోవడంతో బ్రాండ్లన్నీ క్యూ కట్టాయి. సాధారణంగా జరిగే చిన్న మ్యాచ్‌లకు 10 సెకన్ల యాడ్ స్లాట్ ధర రూ. 7.5 లక్షలు ఉండగా, టోర్నీ రసవత్తరంగా మారుతున్న కొద్దీ ఆ ధర రూ.16 లక్షల వరకు పెరిగింది. ఇక దాయాదుల పోరు భారత్-పాక్ మ్యాచ్ విషయానికి వస్తే, ఆ క్రేజ్ మామూలుగా లేదు. కేవలం 10 సెకన్ల యాడ్ కోసం కంపెనీలు రూ.20 నుంచి 25 లక్షల వరకు వెచ్చించాయి.

సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు కూడా యాడ్ రేట్లు ఆకాశాన్ని తాకాయి. ఈ మ్యాచ్‌ల కోసం 10 సెకన్ల స్లాట్ ధర రూ.15 నుంచి 20 లక్షల మధ్య పలికింది. అరామ్కో, డిపి వరల్డ్, ఎమిరేట్స్ వంటి ఐసీసీ ప్రధాన స్పాన్సర్లు ఒక్కో కంపెనీ ప్రకటనల కోసం సుమారు రూ.75 కోట్లు ఖర్చు చేశాయి. ఇతర కంపెనీలు కూడా తమ బ్రాండ్ ఇమేజ్ కోసం రూ.15 నుంచి 20 కోట్ల వరకు కుమ్మరించాయి. టీమిండియా టైటిల్ రేసులో ఉండటమే ఈ స్థాయిలో ఆదాయం పెరగడానికి ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.


ఇక మ్యాచ్ విషయానికి వస్తే, మార్చి 8న జరిగిన ఫైనల్‌లో భారత్ 96 పరుగుల భారీ తేడాతో న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. సంజూ శాంసన్ 89 పరుగులతో వీరవిహారం చేయడంతో భారత్ 255 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా తమ పదునైన బౌలింగ్‌తో కివీస్‌ను 159 పరుగులకే కట్టడి చేశారు. ఈ అద్భుత విజయం భారత క్రికెట్ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయంగా నిలిచిపోవడమే కాకుండా, కమర్షియల్ గా కూడా వరల్డ్ కప్ చరిత్రలో అత్యంత విజయవంతమైన టోర్నీలలో ఒకటిగా నిలిచింది.



## బ్బా.. ఏం ఫీల్ ఉంది మావ..

ఢాకా వేదికగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో వన్డేలో ఒక వింత సంఘటన చోటుచేసుకుంది. పాక్ బ్యాటర్ సల్మాన్ ఆఘా అవుట్ అయిన తీరు ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రనౌట్ అంటే బ్యాటర్ పరుగు కోసం ప్రయత్నించినప్పుడు జరుగుతుంది, కానీ ఇక్కడ సల్మాన్ ఆఘా తన అతి తెలివి వల్లనో లేదా అజాగ్రత్త వల్లనో వికెట్ పారేసుకున్నాడు. ఈ ఘటనతో మైదానంలో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. అవుట్ ఇచ్చినందుకు సల్మాన్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ బంగ్లాదేశ్ ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగడం చర్చనీయాంశమైంది.

అసలేం జరిగిందంటే.. పాకిస్థాన్ ఇన్నింగ్స్ 39వ ఓవర్లో బంగ్లా బౌలర్ మెహదీ హసన్ వేసిన బంతిని స్ట్రైకింగ్ లో ఉన్న రిజ్వాన్ తిన్నగా బౌలర్ వైపు ఆడాడు. ఆ సమయంలో నాన్ స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న సల్మాన్ ఆఘా అప్పటికే క్రీజు వెలుపలికి వచ్చాడు. బంతి మెహదీ హసన్ వైపు వెళ్తుండగా, సల్మాన్ ఆఘా మధ్యలోనే ఆ బంతిని ఆపి, తన చేత్తో పట్టుకుని బౌలర్‌కు ఇవ్వబోయాడు. అయితే అప్పటికి సల్మాన్ ఇంకా క్రీజు బయటే ఉన్నాడు. ఇదే అదనుగా భావించిన మెహదీ హసన్, అత్యంత వేగంగా సల్మాన్ చేతిలోని బంతిని లాక్కుని వికెట్లను గిరాటేశాడు. సల్మాన్ క్రీజు వెలుపల ఉండటంతో అంపైర్ నిబంధనల ప్రకారం అతడిని అవుట్‌గా ప్రకటించారు. నిజానికి బంతి డెడ్ కాకముందు బ్యాటర్ క్రీజు వెలుపల ఉంటే ఫీల్డర్ అవుట్ చేసే అవకాశం ఉంటుంది. సల్మాన్ ఆఘా కేవలం బంతిని బౌలర్‌కు అందించాలనే ఉద్దేశంతోనే అలా చేసినా, నిబంధనలు మాత్రం బంగ్లాదేశ్‌కు అనుకూలంగా ఉన్నాయి. ఈ నిర్ణయంతో షాక్ తిన్న సల్మాన్ ఆఘా, మైదానంలోనే తన కోపాన్ని ప్రదర్శించాడు. బంగ్లాదేశ్ ప్లేయర్లు క్రీడా స్ఫూర్తిని మరిచి ప్రవర్తించారని గొడవకు దిగాడు. అయితే ఐసీసీ రూల్స్ ప్రకారం ఇది సరైన అవుట్ కావడంతో సల్మాన్ వెనుతిరగక తప్పలేదు. రనౌట్ అయిన తర్వాత సల్మాన్ మైదానంలో ప్రవర్తించిన తీరుపై ఇప్పుడు క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.ఈ ఘటన సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతోంది. కొందరు ఇది బంగ్లాదేశ్ ఆటగాళ్ల తెలివితేటలని మెచ్చుకుంటుంటే, మరికొందరు మాత్రం ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని పాకిస్థాన్ కు మద్దతుగా నిలుస్తున్నారు. గతంలో కొన్ని సార్లు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు కూడా ఇలాగే చర్చలే నడిచాయి. అయితే పాకిస్థాన్ వరుస ఓటములతో సతమతమవుతున్న తరుణంలో, ఇలాంటి అనవసరపు అవుట్లు జట్టుపై మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. సల్మాన్ ఆఘా చేసిన ఈ చిన్న పొరపాటు అతడికి భారీ జరిమానా లేదా నిషేధాన్ని కూడా తెచ్చిపెట్టే ప్రమాదం ఉంది.




Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In